వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 26 ఫిబ్రవరి 2025

అత్తిరాలలో ఏర్పాట్లు పరిశీలించిన జగన్ మోహన్ రాజు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం అతిరాలలో శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చామర్తి జగన్మోహన్ రాజు మంగళవారం పరిశీలించారు. రెవెన్యూ ,పోలీస్, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆయన స్నాన ఘట్టం, రథోత్సవం, రహదారి బారికేడింగ్ లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. జగన్ రాజు వెంట వివిధ శాఖల అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గజవాహనంపై శ్రీ వీరభద్రుడు

చాపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త.

అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజుల నుండి శివరాత్రి బ్రహ్మోత్సవములు ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం గజ వాహనంపై మాడవీధులలో వీరభద్ర స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ ఏర్పాటు చేయడంతో పాటు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టు ఉన్నాయి. భక్తులకు అన్నదాన సత్రం యందు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేకల బాబు, ద్వార్శల గురివిరెడ్డి, అల్లాడుపల్లె వెంకటేశ్వర రెడ్డి, గుత్తి వీరనారాయణ యాదవ్, వీర కిషోర్ యాదవ్, వివిధ గ్రామాల నుండి భక్తజనం పెద్ద ఎత్తున హాజరయ్యారు.

ఏనుగుల ఘీంకారాలు.. ప్రజల హాహాకారాలకు ముగింపెప్పుడు..!

- తరచూ ఏనుగుల రాకతో అటవీ సమీప గ్రామాల రక్షణ ఎలా..?
- దశాబ్దాలుగా భయాందోళనలోనే అటవీ గ్రామాల ప్రజలు.. రైతులు..
- రాజంపేట అటవీ డివిజన్‌లో మరోమారు ఏనుగుల దాడి..

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

అన్నమయ్య జిల్లాలోని రాజంపేట అటవీ డివిజన్ పరిధిలోని అటవీ సమీప గ్రామాల్లో ఏనుగుల ఘీం కారాలు.. ప్రజలు, రైతుల హాహాకారాలకు ముగింపెప్పుడు అన్నది ప్రస్తుతం ఈ గ్రామాల ప్రజల నుండి వినిపిస్తున్న ప్రశ్న. మహాశివరాత్రిని పురస్కరించుకొని రైల్వేకోడూరు మండలం ఉర్లగడ్డపోడుకు చెందిన సుమారు 30 మంది భక్తులు ఈ అటవీ డివిజన్ పరిధిలోని వై.కోట, గుండాల కోన మీదుగా తలకోనకు రాత్రిపూట కాలిబాటలో వెళుతుండగా ఏనుగుల గుంపు వీరిపై దాడి చేసిన సంఘటన సంచలనం కలిగిం చింది. ఈ దాడిలో ముగ్గురు మృతి చెంది పలువురు గాయపడిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం లేపి ఒక్కసారిగా ఏనుగుల దాడుల అంశం తెరపైకి బలంగా వచ్చింది. అయితే తరచూ ఏనుగుల రాకతో అటవీ సమీప గ్రామాల రక్షణ ఎలా అన్నది ఆందోళన కలిగిస్తోంది. ఈ అటవీ డివిజన్ పరిధిలో దశా బ్దాలుగా అటవీ సమీప గ్రామాల్లోకి, పొలాల్లోకి ఏనుగులు గుంపులుగా వస్తూ బీభత్సం చేసి వెళు తుండడం జరుగుతూనే వస్తోంది. అనేకమార్లు ఏనుగుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం. అలాగే పొలాలు ధ్వంసమై రైతులు తీవ్రంగా నష్టపోయిన సందర్భాలు అనేకం. కొన్ని మార్లు ఏనుగులు దాడులు చేసినప్పుడు ఈ గ్రామాల ప్రజలు బిక్కుబిక్కు మంటూ ఇంటి డాబాలపైకి ఎక్కి ప్రా ణాలు కాపాడుకున్న సందర్భాలున్నాయి. దశాబ్దాలుగా అటవీ సమీప గ్రామాల ప్రజలను వన్యమృగాల బారి నుండి రక్షించేందుకు ప్రభుత్వ పరంగా హామీలు తప్పితే ఎలాంటి చర్యలకు ఇక్కడి ప్రజాప్రతినిధులు కృషి చేసింది లేదు. అలాగే తాజా ఏనుగుల దాడిలో మృతి చెందిన వారికి రూ.10లక్షల పరిహారం, క్షతగ్రాతులకు రూ.5లక్షల పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గతంలో ఏను గుల దాడిలో మృతులకు గాని, క్షతగ్రాతులకు, పొలాలు ధ్వంసమైనప్పుడు ప్రభుత్వం నుండి అందిన పరిహారం నామమాత్రమే. ఒకోమారు పరిహారం అందని సందర్భాలున్నాయి. తాజా సంఘటనతో ఏను గులు కారణంగా అటవీ సమీప గ్రామాల్లో ప్రజలు, రైతుల్లో మరింత భయాందోళన నెలకొంది. ప్రస్తుతం అటవీ సమీప గ్రామాల్లో ఏనుగుల భీభత్సం ప్రతి ఏడు కనిపిస్తున్నందున ఇప్పటికైనా సరైన నివారణ చర్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాల్సి ఉంది. ఏనుగుల కారణంగా పేదరైతులు తీవ్రంగా నష్టపోతున్నా వీరికి పరిహారం అందని అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సి ఉంది. అటవీ సమీప గ్రామాల ప్రజలకు, రైతులకు ఏలాంటి నష్టం భవిష్యత్తులో కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం, అటవీశాఖ

అధికార్లు చర్చించి తదనుగుణంగా చర్యలు గైకొనాల్సి ఉంది. ఏనుగుల కారణంగా అనేక మార్లు అరటి, మామిడి, సపోట, జామ, ఉసిరి, బొప్పాయి, వేరుశనగ వంటి పైర్లకు నష్టం వాటిల్లింది. కొన్నిమార్లు అటవీ మృగాలు సంచరిస్తుండడం వల్ల సమీప గ్రామాల ప్రజలు బెంబేలెత్తిపోతుండడం జరుగుతుంటుంది. కనుక వీరికి తగిన విధమైన రక్షణ కల్పించాల్సి ఉంది. అడవులు ఆక్రమణకు గురై అడవి పలుచబడుతుండడం, వర్షాభావం వల్ల నీటి కోసం ఆడవిని వదలి ఏను గులు, అటవీ మృగాలు వస్తున్నాయని తెలుస్తుంది. గతంలో అటవీ మృగాల వల్ల చనిపోయిన వారికి పాక్షికంగా, గాయపడ్డ వారికి తూతూ మంత్రంగా ఆదుకోవడం జరిగింది. రైతుల విషయానికి వస్తే అడవి మృగాల వల్ల నష్టపోయిన రైతులకు కూడా తూతూ మంత్రంగా పరిహారం అందజేశారన్నారు. అటవీ గ్రా మాల ప్రజలకు, రైతులకు ప్రభుత్వం ఏలాంటి నష్టాలు ఏర్పడకుండా భరోసా ఇచ్చేలా చర్యలు తీసు కోవాలని, పంటలు నష్టపోయినా, పశువులు నష్టపోయినా తగు విధమైన సహాయ సహకారాలు అందిం చాల్సి ఉందన్నారు. అటవీ సమీప గ్రామాల్లో మృగాల వల్ల ఎలాంటి నష్టాలు కలగకుండా కందకాలు, సోలార్ ఫెన్సింగ్స్, గోడ నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అడవిలో వన్యమృగాలకు తాగునీటి సమస్యలు లేకుండా నీటి తొట్లు ఏర్పాటు చేయడం వల్ల కూడా అడవులను వదలి వన్యమృగాలు సమీప గ్రామాల్లోకి వచ్చే పరిస్థితులు చాలా వరకు తగ్గుతాయి.

కోనలకు వెళ్లే వారికి

అనుమతులు లేవు : డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్.

రైల్వేకోడూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండలంలో ఉర్లగడ్డ పోడు గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో ముగ్గురు మృతి చెందిన విషయం రాజంపేట డిఎఫ్ ఓ జగన్నాథ సింగ్, రైల్వే కోడూరు సబ్ డి ఎఫ్ ఓ సుబ్బరాజులు అటవీశాఖ అతిథి గృహంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాలలో భక్తులు ఏ రూటును వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టామని కొంతమంది అర్ధరాత్రి సమయంలో అటవీ ప్రాంతంలోకి వెళ్లడం చట్టరీత్యా నేరమని, అయితే పూర్తిగా అటవీశాఖ అనుమతులు లేవని ,ఏనుగుల ద్వారా మృతి చెందడం బాధాకరమైన విషయమని జగన్నాథ్ సింగ్ అన్నారు. ముందుగానే వేసవి కాలం కాబట్టి అటవీ ప్రాంతంలో నీరు దొరకక అడవిలో ఏనుగులు సంచరిస్తున్న సందర్భంలో కొంతమంది కొత్త గడ్డి కోసం అడవికి నిప్పు పెట్టిన సందర్భంలో ఏనుగులు ఒక్కసారిగా శెట్టిగుంట బాలుపల్లి, దేశెట్టిపల్లి, విపిఆర్ కండ్రిక ఉర్లగడ్డ పోడు బాలెడ్డిపల్లి తదితర ప్రాంతాలలో సంచరిస్తుంటాయని ఆయన తెలిపారు. అదేవిధంగా చనిపోయిన ముగ్గురు వ్యక్తులకు ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయలు నష్టపరిహారం, క్షత గాత్రులకు రెండు లక్షలు వైద్య సౌకర్యాలతో పాటు నగదును కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అటవీ ప్రాంతానికి వెళ్లేవారికి ఎవరికి అనుమతులు లేవని భక్తి ఉంటే ఇంటి వద్ద లేదా పరిసర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తి పనులు చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి పిఏ శ్యాంసుందర్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాలపై విచారణ

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెద్ద జొన్నవరం, జిల్లెల్ల గ్రామాలలో ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, వ్యవసాయ శాఖ ఏడీఏ కృష్ణమూర్తిలు మంగళవారం నాడు విచారణ జరిపారు. పెద్ద జొన్నవ్నర గ్రామానికి చెందిన లంకా వీరయ్య, జిల్లెల్ల గ్రామానికి చెందిన చంద్ర శేఖర్‌లు వ్యవసాయంలో పంటలు పండక ఎక్కువ అప్పులు అయ్యాయని భావించి ఆత్మ హత్య చేసుకున్నారు. ఈ సంఘటనలో ఆయా రైతు కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అధికారులు విచారించారు. అలాగే పంటలు పండక పోవడం కుటుంబ భారాన్ని మోయలేక, అప్పుల వారికి చెప్పలేక వీరు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఈ విచారణలో తెలిపారు. దీనిపై త్రిసభ్య కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో రెవెన్యూ శాఖ తరపున ఆర్డిఓ, వ్యవసాయ శాఖ తరపున ఏడీఏ, పోలీస్ శాఖ తరపున డీఎస్పీ అధికారులుగా వుంటారు. అందులో భాగంగా వారి స్థితి గతులపై విచారణ జరిపారు. తుది నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ అక్బర్ బాషా, వీఆర్వోలు పాల్గొన్నారు. అనంతరం ఆర్డిఓ సాయి శ్రీ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు, రీ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కువ దరఖాస్తులు వున్నాయని, వాటిపై నివేదికలు చేసి పూర్తి చేయాలన్నారు. విధులు బాధ్యతతో నిర్వహించాలన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి షాక్

రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి 30 ఎకరాలు తొలగింపు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాజంపేట శాసనసభ్యుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి డబుల్ ఇంజన్ సర్కార్ షాక్ ఇచ్చింది. ఆయన కుటుంబ సభ్యులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను తిరిగి రెవెన్యూ రికార్డులలో స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సిసోడియా ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ వెబ్ ల్యాండ్ నుంచి అక్రమంగా ఎంట్రీ చేసిన ఆయన కుటుంబ సభ్యుల పేర్లను తొలగించింది. 30 ఎకరాల విస్తీర్ణంలో ఆయన అక్రమంగా కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో అడంగల్, వన్ బి లో చేర్చారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణలో వెలడైంది. రాజంపేట మండలం మందపల్లి గ్రామ పొలంలోని 814/3 లో నాలుగు ఎకరాలు ఎమ్మెల్యే భార్య జ్యోతమ్మ పేరుతో,814/4లో 5 ఎకరాలు ఎమ్మెల్యే మరదలు సుజన, 815/1లో 3.79 ఎకరాలు సుజన,815/2లో 5 ఎకరాలు ఎమ్మెల్యే సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి, 816/2లో 4.31 ఎకరాలు అనీల్ కుమార్ రెడ్డి, ఆకేపాడు గ్రామ పొలాల్లో సర్వేనెంబర్ 56/8లో 5.68 ఎకరాలు ఆకేపాడు సుజన,56/9లో 2.35 ఎకరాలు ఎమ్మెల్యే అమర్ రెడ్డి భార్య జ్యోతమ్మ పేరుతో అక్రమంగా అప్పటి రెవిన్యూ అధికారులు ఎంట్రీ చేశారు. వీటన్నిటినీ వెబ్ ల్యాండ్ నుంచి తొలగించారు. దీంతో వెబ్ ల్యాండ్ లో అమర్ నాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లకు బదులు ప్రభుత్వం భూమిగా కనిపిస్తోంది. అంతేకాకుండా 2023లోనే రాజంపేట సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అక్రమంగా డాక్యుమెంట్ నెంబర్1767,1768,1769,1770,1772,1773,1774 ప్రకారం 30 ఎకరాల విస్తీర్ణం సంబంధించి అక్రమంగా రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఈ ఏడు డాక్యుమెంట్లు కూడా రద్దు చేసే అవకాశం ఉన్నట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే అమర్ననాథ్ రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లతో అక్రమంగ రికార్డుల్లో ఉన్న భూములను వెబ్ ల్యాండ్ నుంచి తొలగించిన విషయాన్ని రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీ ఖివార్తఖికు ధ్రువీకరించారు. రాజంపేట ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న భూములు రద్దు చేసిన విషయం రాజంపేట పట్టణంలో చర్చనీయాంసంగా మారింది. రాజకీయంగా అక్రమ భూముల వ్యవహారం సంచలనంగా మారింది.



రెవెన్యూ వెబ్సైట్‌లో నిన్నటి వరకు అమర్ నాథ్ రెడ్డి భార్య జ్యోతమ్మ పేరుతో ఉన్న భూములు



మంగళవారం ప్రభుత్వం భూమిగా కనిపిస్తున్న దృశ్యం

రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆక్రమించిన ప్రభుత్వ భూములు

ఏనుగుల దాడి ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

వై కోట అటవీ ప్రాంతంలో గత రాత్రి ఏనుగుల గుంపు దాడిలో ముగ్గురు మనషులు మృతి చెందిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవడంలో భాగంగా, రేపటి మహాశివరాత్రి సందర్భంగా వై కోట అటవీ ప్రాంతంలోని గుండాలకోనలో పూజలు నిర్వహించుకోవడానికి అతి కొద్ది మందికి మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.. ఆచార వ్యవహారాలు, భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని, పోలీసు, అటవీశాఖ వారి రక్షణలో, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పూజారులతో కలసి స్వామివారికి నైవేద్యం సమర్పించి తిరిగి రావాలని, నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఏనుగుల గుంపు ఆయా చుట్టుపక్కల పరిసరాలలో తిరుగుతూ ఉంటుందని, ఈ సమాచారాన్ని చుట్టుపక్కల గ్రామ పెద్దలు అందరూ అర్థం చేసుకొని పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఆదేశాలను దిక్కరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

హరహర ...మహాదేవ ...శంభోశంకర



రరాత్రికి జిల్లాలో శివ క్షేత్రాలు ముస్తాబు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈశ పరమేశ... కైలసవాస... ఆశ విశ్వాస... జగములను ఏలే జగదీశ ధరణికి నువ్వే దరహాస... అఖిలిలోకేష ... అర్ధనారీశా ... మాలో ఆశ విశ్వాస... నువ్వే సకల సంతోష... జంగమ దేవ.. శివలింగమ దేవ... మా బంధం నువ్వే... మా బంధువు నువ్వే ... అంటూ కొండల్లో. గుట్టల్లో ఎక్కడ శివక్షేతం ఉన్నా భక్తుల దారి అంతా శివదారి... శివరాత్రి అంటే ఒక పర్వదినం.శివ క్షేత్రాలు ఎంత దట్టమైన అరణ్యాలో ఉన్నా భక్తులు పోటెత్తుతున్నారు. జిల్లాలో ఉన్న నిజమైన స్వామి నిత్యపూజ స్వామి పిలిస్తే పలికే ౧దెవం ఆయన. సిద్దవటం జ్యోతి కొండలలో ఆయన కొలువు దీరాడు. లంక మల్లేశా పాహిమాం అంటే చాలు లంకేమల్లేశ్వర అభరాణ్యాలలో శివోహంతో ఆయన పరవశం చెందుతాడు. అక్కదేవతల కోన అయిన పొలతలలో ముక్కంటిశ్వరుడు ఆ ప్రాంత ప్రజలకు పిలిస్తే పలికే ౧దెవం. అందుకే ఈ మూడు క్షేత్రాలకు లక్షలకొలది భక్తులు పోటెతుత్తారు. అలాగే చిట్వేలి మండలంలోని గుండాల కోనలో యంద్రకాయ రూపంలో ఆది దేవుడు దర్శనమిస్తాడు. భక్తులు సమర్పించే ప్రసాదం యంద్రకాయ స్వీకరిస్తే (కట్ చేస్తే) ఆ భక్తుల కోర్కెలు తీరినట్లే అందుకే గుండాలేశ్వరుని ప్రత్యక్ష ౧దెవంగా భావిస్తారు. అలాగే ఓబులవారి పల్లె మండలంలోని వైకోట గుండాలకోనకు కూడా భక్తులు ఆపార నమ్మకంతో వెళుతారు. రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన పరుశరాముడు కొలిచిన హత్యరాల త్రేతేశ్వర స్వామికి ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. త్రేతశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే కైలసవాసుడని ప్రగాఢ నమ్మకం. అలాగే గుండ్లూరు అఘస్తేశ్వర్వుడు, రాయచోటి వీరభద్రుడు, ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో ఋకుండ మల్లేశ్వరుడు. దక్షణ కాశీగా శివకేశవులకు నిలయం పుష్పగిరి పుణ్యక్షేత్రం. ఇలా చెప్పుతూ పోతూ ప్రసిద్ధి చెందిన ౧శివ క్షేత్రాలకు పుట్టిన ఇల్లు ఉమ్మడి కడప జిల్లా. ఓం నమ:శివాయ హర హర మహాదేవ శంభో శంకరో అంటూ కొండలు కోనలు నేడు శివరాత్రి పర్వదినాన ధమరుక నాధంతో పంచాక్షరీ మంత్రంతో ప్రతిధ్వనించనున్నాయు.

భూ పోరాటాలకు అండగా ఉంటానని హామీ

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

బద్వేల్ నియోజకవర్గం లోని గోపవరం మండలం పిపి కుంట వద్ద గల సంవత్సర కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని అదేవిధంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో పేదలు చిన్నపాటి రేకుల షెడ్లు తీసుకొని నివసిస్తున్న పేదలపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేస్తూ గుడిసెలను రూములను కూల్చివేస్తామని చెప్పడం హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి తెలిపారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పి పి కుంట, సి కొత్తపల్లి జరుగుతున్న భూ పోరాటాలను ఐదు రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాలను ఆమెసందర్శించారు. ఈ దీక్షలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గోపవరం మండలం పి పి కుంట వద్ద సంవత్సర కాలంగా ఇండ్లు లేని నిరుపేదలు సర్వేనెంబర్ 15 61 నందు దాదాపు 400 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని మౌలిక సౌకర్యాలైన కరెంటు నీళ్లు రోడ్లు లేకపోయిన చిమ్మ చీకట్లో పేదల బ్రతుకులు సాగిస్తూ ఉంటే అలాంటి వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వాటిని కూల్చివేస్తామని హెచ్చరిక జారీ చేయడం సరి కాదని, వారి న్యాయబద్ధమైన సమస్యకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆమె తెలిపారు. అదే విధంగా సి కొత్తపల్లి గ్రామ పొలంలో 250 ఎకరాలు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు, జామ మామిడి చేసుకుని అనుభవిస్తూ ఉంటే కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోగా ఏ ఒక్కరి పైన ఒక కేసైనా కట్టినారా అని ఆ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పి.పి కుంట భూ పోరాట కన్వీనర్ పీ.వీ రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ, నాయకులు వెంకటయ్య, ఓబులేసు, గురయ్య, ఓబులమ్మ, లక్ష్మమ్మ, సుబ్బరాయుడు, శివ, నరసింహా, రామసుబ్బారెడ్డి, నరసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

రంగసముద్రం పంచాయతీ గిరిన గర్‌లో నివాసముంటూ పెయింట్ పని చేసుకొని జీవనం సాగిస్తున్న సగిలి బాలసారీ అనే వ్యక్తి మంగళవారం ఉదయం 7:30 ప్రాంతంలో గుండెపోటుతో హఠత్మరణానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువనాయకులు చెరుకూరి రవి పని నిమిత్తం విజయవాడలో ఉన్నపటికీ తన బృందాన్ని , చెరుకూరి శేఖర్ ని పంపిచారు. చెరుకూరి శేఖర్ మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.

టి బి నిర్మూలనకు కృషి చేయండి

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త.

టీవీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిబి యూనిట్ అధికారి డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం టి బి. ముక్తి పంచాయతీల పై సమీక్ష, క్షేత్ర పరిశీలన కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు. మదనపల్లి టి. బి. యూనిట్ పరిధిలో ఐదు పంచాయతీలు, వాయల్పాడు టి. బి. యూనిట్ పరిధిలో ఆరు పంచాయతీలు టి. బి. ముక్తి పంచాయతీ లుగా గుర్తించడం జరిగింది. దీంతో మంగళవారం మదనపల్లి పట్టణం త్యాగరాజా వీధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పంచాయతీల ఎమ్.ఎల్.హెచ్.పి లు, ఏ.ఎన్.ఎమ్ లు, టి. బి. నోడల్ అధికారులు, టి. బి. ట్రీట్మెంట్ పర్యవేక్షణ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నిమ్మనపల్లి మండలం లోని కొండయ్య గారి పల్లి, తవలం గ్రామాల్లోకి పర్యటించి గత ఆరు నెలలుగా టి. బి. మందులు తింటున్న వారిని కలసి వారి యొక్క అభిప్రాయం తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఫరఖాన్, ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్, నాగిరెడ్డి, దేవేంద్ర, భూపతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్ల అద్దాలు పంపిణీ

రామసముద్రం పిబ్రవరి25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం కళ్ల అద్దాలను కంటి వైద్యాధికారి అర్జున్ రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డ్రుష్టి లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా కళ్ల అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల డ్రుష్టి లోప సమస్యలను అధికమించవచ్చునని డాక్టర్ అర్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల తనిఖీ

తొండూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

తొండూరు మండలంలోని మల్లేల, మడూరు గ్రామ ఆరోగ్య కేంద్రాలలో, వాటి అనుబంధ గ్రామాలలో ప్రజలకు ముఖ్యంగా గర్భవతులకు, బాలింతలకు, బడిపిల్లలకు , అందుతోన్న ఆరోగ్య సేవలను తనిఖీ చేయుట కోసం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ రమేష్ రెడ్డి జిల్లా గణ్నాకాధికారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో గర్భవతులకు అందుతోన్న ఆరోగ్య సేవలు, ఆర్థిక ప్రయోజనాలు, ఆరోగ్య పరిస్థితి, బడి పిల్లలకు పాఠశాల ఆరోగ్యం కార్యక్రమంలో అందిస్తున్న ఆరోగ్య సేవలు, గర్భవతులులో రక్తహీనత పరిస్థితులను, నివేదికలు, రికార్డులను పరిశీలించారు. అందరికీ ఆరోగ్య సేవలు వంద శాతం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఇందులో డాక్టర్ ఆరిఫుల్లా, జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ అధికారులు నారాయణ, రాజశేఖర్, అసిస్టెంట్ గణాంఖాధికారి జాకబ్, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ ,హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, హెల్త్ సూపర్వైజర్ శశికళ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు శివరాత్రి వేడుకలు

వేంపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

వేంపల్లి లోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివుని చిత్రాలు, పుష్పాలంకరణలతో పాఠశాల ప్రాంగణం అందంగా అలంకరించారు. విధ్యార్థులు శివుడి వేషధారణతో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం శివుని ఆరాధనకు అంకితం చేయబడిందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక అభ్యున్నతికి దోహద పడతాయని తెలిపారు. విధ్యార్థుల నృత్య ప్రదర్శనల పట్ల తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులను ప్రశంసించారు.

ఉచిత గుండెవ్యాధి వైద్యశిబిరం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ కమిటి ఆధ్వర్యంలో మార్చి 2న నెల్లూరు బొల్లినేని హాస్పిటల్ వైద్యనిపుణులు సాహెబ్‌పీరా ఉచిత గుండెవ్యాధి మెగా క్యాంపు నిర్వహించడం జరుగుతుందని బద్వేలు పట్టణ అబివృద్ధి సొసైటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు పెద్దిరెడ్డి చెన్నక్రిస్టారెడ్డి, గౌరవ సలహాదారులు కేవి.సుబ్బారావు, గురుమూర్తి, ఉపాధ్యక్షులు సత్తార్, మాజీ సీపీఎం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, శ్రీనివాసులు, బొజ్జా బాల గురవన్న ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు ప్రాంతంలో నిరుపేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని వారికి అవసరమైన గుండెవ్యాధి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వపరంగా ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే లైబ్రరికి స్వంత భవనం కొరకు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇస్తామని, అంతేగాక వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని చలివేంద్రాల ఏర్పాటు తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

బడ్జెట్‌లో సూపర్ 6 హామీలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలి

వేంపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

28 వ తేదీన కూటమి ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశ పెట్టబోయే 2025 26 బడ్జెట్ లో సాగునీటి రంగానికి, సూపర్ సిక్స్ హామీల అమలుకు సముచిత బడ్జెట్ కేటాయింపులు చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కనీసం వచ్చే ఆర్థిక సంవత్సరం లో నైనా ఈ రెండు రంగాలకు సముచిత రీతిలో బడ్జెట్ కేటాయింపులు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 202425 లో కూటమి ప్రభుత్వం సామాజిక ఫించన్లు ,ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం తప్ప మిగతా అన్ని హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని, ఈ బడ్జెట్ లో సూపర్ సిక్స్ పథకాలకు సముచిత స్థానం కల్పించి కేటాయింపులు చేయాలని తులసి రెడ్డి కోరారు.

విద్యార్థులు కస్టపడి కాదు ఇష్టపడి చదవాలి

వేంపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్ట పడి చదవాలని ఎంఈవో జాఫర్ సాదిక్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లి లోని ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జాఫర్ సాదిక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ అనేది ముఖ్యం అన్నారు. పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా చదవాలని కోరారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు టివిలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి అవసరం అన్నారు. పరీక్షలంటే భయం అనేది విద్యార్థుల్లో ఉండకూడదని చెప్పారు. అనంతరం అయా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో 2 స్టాలిన్ ఐజాక్, చైర్ పర్సన్ సాజిదా, పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణ

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

దువ్వూరు లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞాన జ్యోతి సదస్సు మంగళవారం ముగిసింది. ఎంపిడిఓ రామకృష్ణ, ఎంఇఓ భాస్కర్ లు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ ఇవ్వాలని, వారికి వివిధ ఆట వస్తువులతో జ్ఞానం కలిగే విధంగా పాఠాలు బోధించాలని అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే పౌష్టిక ఆహారంతో మంచి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దలన్నారు. చిన్నప్పుడే మంచి విద్యా బుద్ధులు నేర్పితే భవిష్యత్తులో మంచి పౌరులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సౌజన్య, వరలక్ష్మీ లు పాల్గొన్నారు.

20 బారీకేడ్లు, 10 కుర్చీలు వితరణ

లక్కిరెడ్డిపల్లి : ఫిబ్రవరి 25 ప్రభాత వార్త

క్రెడిట్ యాక్సిస్ ఇండియా ఫౌండేషన్ , క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ రాయచోటి బ్రాంచ్ వారు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్ కు 20 బారీకేడ్లు , 10 నీల్ కమల్ కుర్చీలను లక్కిరెడ్డిపల్లి ఎస్.ఐ. రవీంద్ర బాబు కు అందచేశారు. ఈ సందర్భంగా క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు తిరుపతి డిఎం జగదీష్ , ఏరియా మేనేజర్ గిరిబాబు , బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్ లు మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యతను దృష్టిలో ఉంచుకొని రద్దీ ప్రాంతాల్లో రోడ్డుపైన ట్రాఫిక్ సమస్యలు నివారించడంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి పోలీసు స్టేషన్ కు 20 బారీకేడ్లు , 10 కుర్చీలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవీంద్ర బాబు కు అందచేశామన్నారు. అనంతరం ఎస్.ఐ. రవీంద్ర బాబు మాట్లాడుతూ క్రెడిట్ యాక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు చేసే కార్యక్రమాలను అభినందించారు. తెలుగు రాష్ట్రాలలో మొత్తం 62 బ్రాంచీల పరుధిలో పోలీస్ స్టేషన్‌కు, గవర్నమెంట్ హాస్పిటల్‌కు, అంగన్వాడీ కేంద్రాలకు వారికి అవసరమైన సామగ్రిని సమకూర్చడం అంటే ఎంతో గొప్ప విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు

సిద్దవటం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

సిద్దవటం మండల కేంద్రమైన పోలీసు స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం నిత్యపూజ కోన శివరాత్రి ఉత్సవాలకు పోలీసుల బందోబస్తుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు మాట్లాడుతూ నిత్యపూజ కోన మహాశివరాత్రి ఉత్సవాలకు సమర్థవంతంగా పని చేసి విజయవంతంగా చేయాలన్నారు. శివరాత్రి ఉత్సవాలకు ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, కమలాపురం తదితర మండలాల నుంచి 178 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సన్నిధానంలో జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో రోప్ పార్టీ మరియు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బందోబస్తు డ్యూటీ నిమిత్తం వచ్చిన సీఐలు, ఎస్సైలు, సిద్దవటం మండల ఇన్‌ఛార్జి ఎస్సై శివప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

సిద్దవటం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని మాధవరం గ్రామంలో ఉన్న తాగునీటి సీఎ డబ్ల్యూ స్కీంను మంగళవారం జడ్పీ సీఈవో ఓబులమ్మ పరిశీలించి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జడ్పీసీఈవో ఓబులమ్మ మంగళవారం మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా వేసవిని దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి గ్రామ పంచాయతీలో ఉన్న నిధులు ఎక్కువ శాతం ప్రజల తాగునీటి అవసరాల పైపులైన్లు మోటార్లు కోసం వాడాలని మంచినీటి ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని పైపులు లీకేజీ లేకుండా ఉండాలని పేర్కొన్నారు. సిద్దవటం పెన్నానది నుంచి వచ్చే మంచినీటి ప్రధాన పైపులు లీకేజీ లేకుండా తనిఖీలు చేసి వేసవిలో నీటి సమస్య రాకుండా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మెహతాబ్ యాస్మిన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిరణ్‌కుమార్, ఏఈ గులురాజు ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన కడప ఆర్డీవో

సిద్దవటం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి కోనలో జరిగే మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను మంగళవారం కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పంచలింగాల వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. పోలీసు కంట్రోల్ పాయింట్ వద్దకు వెళ్లి బందోబస్తును పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలను కలిగించకుండా చర్యలు చేపట్టాలన్నారు. రహదారి వద్ద రాకపోకలు అంతరాయం కలగకుండా పోలీసులను ఏర్పాటు చేయాలన్నారు. కోనేరులో ఉన్న తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేయించాలని సూచించారు. ఈయన వెంట ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత, ఆర్ఎస్సై ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు ఉన్నారు.

పొలతలకు భారీగా తరలి వెళ్లిన భక్తులు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని గంగనపల్లె పంచాయతీలో వెలసిన పొలతల మల్లేశ్వర స్వామిని దర్శించుకొనేందుకు మంగళవారం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లేశ్వర స్వామిని, అక్కదేవతలు, బండెన్న, పుట్టాంజనేయులను దర్శించుకొని వైభవంగా పూజలు నిర్వహించారు. క్యూలైన్లలో వెళ్లి స్వామి వారికి మొక్కులు చెల్లించుకొన్నారు. కోనేర్లలో స్నానాలు చేసి అక్కదేవతల వద్ద మహిళా భక్తులు ఒరపడి మొక్కులు చెల్లించుకున్నారు.

పొలతలలో భక్తులకు అన్నదానం :

పొలతల క్షేత్రం ప్రాంగణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భారీగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా దాతలు సహకరించారు. ఆలయ ఈవో కృష్ణానాయక్ భక్తులకు ఇబ్బందులు లేకుండా రాజారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

నిత్యపూజ స్వామి శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

సిద్దవటం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, పంచామృతాలు శివపార్వతుల కల్యాణం రాత్రి 7 గంటల నుంచి స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శివయ్య పేర్కొన్నారు.

హౌసింగ్ లీ సర్వే ముమ్మరం

కలికిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ లేఅవుట్‌లో గతంలో 2019లో గత ప్రభుత్వంలో మంజూరు చేసిన హౌసింగ్ నిర్మాణాలపై మంగళవారం మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టారు. ఇటీవల జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ గత ప్రభుత్వం మంజూరు చేసిన హౌసింగ్ మంజూరుపై అవకతవకలు జరిగాయని వాటిపై విచారణ జరిపి నివేదికలు ప్రభుత్వానికి అందించాలని జిల్లా కలెక్టర్ తహసీల్దార్ మహేశ్వరీభాయ్‌ని ఆదేశించడం జరిగింది. దీంతో తహసీల్దార్ కలికిరి మండలంలోని గత ప్రభుత్వంలో మంజూరు చేసిన హౌసింగ్ నిర్మాణాలపై సమగ్రంగా నివేదిక సమర్పించాలని వీఆర్ఓలను తహసీల్దార్ ఆదేశించడం జరిగింది. దీంతో మంగళవారం మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డి జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, నాయకులు ఎం.ఆనందరెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

గోపవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గోపవరం మండలం పిపి కుంట వద్ద గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సేం జ్ అధికారులు తెలిపారు. వారి వద్ద నుండి సుమారు కేజీకి పైగా గంజాయి స్వాధీనం అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఈ గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది, ఎక్కడ విక్రయిస్తారు అనే కీలక సమాచారాన్ని రాబట్టే ప్రయత్నంలో ఎక్సైంజ్ పోలీస్ అధికారులు ఉన్నారు.

నాటుసారా నిర్మూళనకు అందరూ నడుం బిగించాలి

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

నాటుసారా నిర్మూళనకు అధికారులు, పోలీసులు నడుం బిగించాలని తహశీల్దార్ పేర్కొన్నారు. నిమ్మ నపల్లె మండలంలోని నారయ్యగారిపల్లెలో నాటుసారా వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి నాయకులు వివరించారు.

భక్తుల కొంగు బంగారం మల్లెం కొండేశ్వరుడు

గోపవరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

గోపవరం మండలం బ్రాహ్మణపల్లి కడప నెల్లూరు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో మహా శివుడు మల్లెం కొండేశ్వర స్వామిగా ఈ ప్రాంతంలో వెలిసినట్టు భక్తుల నమ్మకం, కడప బద్వేలు నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినప్పటికీ, సుమారు 6 కిలోమీటర్లు ప్రయాణించి కొండ మల్లేశ్వర స్వామి ని దర్శించుకోవాలి, ఈ క్షేత్ర సమీపంలోని జిల్లాలో ఉండే శివ క్షేత్రాలలో కొండ మల్లేశ్వర స్వామికి అనేక ప్రత్యేకతలు ఉన్నట్లుగా చెప్పుకుంటారు, శ్రీరామచంద్రుడు రావణుడిని సంహరించి యుద్ధ అనంతరం సీతాదేవితోసహా ఇక్కడికి చేరుకొని పూజలు చేసినట్లుగా ప్రతీతి, దట్టమైన అటవీ ప్రాంతం చెట్టుపుట్టగుట్ట శివనామస్మరణ చేస్తున్నట్లుగా అణువణువూ ఆ మహాశివుని దివ్య స్వరూపంగానే దర్శనమిస్తాయని, ఎన్నో రకాల పక్షులు జంతువులు ఉన్నప్పటికీ, పులుల సంచారము ఉండదు, కాకుల జాడే కనిపించదు, కారణం ఇవి రెండు ఆ మహాశివుని ఆగ్రహానికి గురైన అని చెబుతారు, ఈ శివయ్య ఆలయ పైకప్పు కనిపించని ఏకైక క్షేత్రం, ఆలయ అభివృద్ధికి అనేకమంది దాతలు సహకరించారు వారిలో ఆ ప్రాంత సుపరిచితులు ప్రముఖ నాయకులు రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల వ్యవస్థాపకులు, దివంగత రాచపూడి నాగభూషణం, ఆలయ ద్వారానికి ప్రత్యేకమైన ఆర్చి, చిన్నబావి, పెద్ద బావి, జారుడుబండ, పోతురాజు కట్ట, త్రాగునీటి కోసం పెద్ద వాటర్ ట్యాంకు, కోనేరు అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలను స్వయంగా సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లుగా భక్తులు కొనియాడుతుంటారు. మహాశివరాత్రి సందర్భంగా జరగబోవు ఉత్సవాలకు మల్లెం కొండ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ వి.బి. ప్రసాద్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు మరియు ఆలయ చైర్మన్ మిరియం మల్లెం కొండయ్య, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మామిళ్ళ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ధర్నా చేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికులకు భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలన్నారు. అప్పటి వరకు ఆప్కాస్‌లోనే కొనసాగించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. కార్మికులను విస్మరిస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉ

అర్హులందరికి ఎన్టీఆర్ గృహాలు - పీడీ సాంబశివయ్య

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

జిల్లా వ్యాప్తంగా అర్హత ఉన్నవారందరికి పీఎంఆర్ - ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని జిల్లా హౌసింగ్‌శాఖ పీడీ సాంబశివయ్య అన్నారు. మంగళవారం పీలేరులో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో లబ్దిదారులను చైతన్యవంతం చేసి సకాలంలో నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లల్లో జిల్లా వ్యాప్తంగా 11,243 గహాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని వీటిపైనే అధికారులు దష్టిసారించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటికోసం ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు బీసీ, చేనేత కార్మికులకు రూ.50వేలు చొప్పున మహిళా సంఘాల్లో 3 శాతం వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తున్నామని లబ్దిదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టి సొంతింటి కళను సాకారం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అర్హులందరికి ఇళ్లు కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 34, 757 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారని, పీలేరు నియోజకవర్గంలో 6727 మంది ఆన్‌లైన్‌లో ఇళ్లు కోసం దరఖాస్తులు చేసుకున్నారని ఇంకను దరఖాస్తు చేసుకోనివారు ఎవరైనా ఉంటే మార్చి 5వ తేదీ వరకు చివరి గడువు ఉందని ఈలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అర్హత ఉండి ఇళ్లకోసం

సమావేశంలో మాట్లాడుతున్న పీడీ సాంబశివయ్య

దరఖాస్తు చేసుకోలేని వారు ఎవరైనా మిగిలి ఉంటే దీనికి పూర్తిగా సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు బాధ్యత వహించాలని ఆయన సూచించారు. ఇళ్ల నిర్మాణాలు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోలేని వారిపై నిర్లక్ష్యం వహిస్తే మండలస్థాయి అధికారులపై తీవ్రమైన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. పీలేరు నియోజకవర్గంలోని ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు సజావుగా సాగేందుకు 7 లేఅవుట్లలో మౌళిక వసతులు సీసీ రోడ్లు, వీధి దీపాలు, రోడ్లు, తదితర పనుల నిమిత్తం రూ.2.84 కోట్లు నిధులు మంజూరు కోసం ప్రతిపాదనలు పంపామని పీడీ చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈ రమణయ్య, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ యుగంధర్

పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః

పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకుని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని పీలేరు సీఐ యుగంధర్ అన్నారు. మంగళవారం పీలేరు పట్టణం పాతబస్టాండులోని ప్రధాన పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఇక్కడ పాల్గొన్న సీఐ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రపంచ స్థాయి విషయపరిజ్ఞానంను సంపాదించుకునిపరీక్షలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. విషయ పరిజ్ఞానం లేనిదే ఏ రంగంలో రాణించే అవకాశం లేదని ఆయన గుర్తుచేశారు. చదువుకునే వయస్సులో చదువుకుని ఆడుకునే వయస్సులో ఆడుకుంటూ ఏవయస్సులో ఏమి చేయాలో అది చేస్తేనే జీవితానికి సార్థకత లభిస్తుందని ఇదే అభివద్ధికి బంగారు బాట వేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లోకేశ్వరరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, హెచ్ఎం సురేంద్రరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో రాయలసీమకు 42 శాతం నిధులు కేటాయించాలి

సీమ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

రాయలసీమకు అన్ని రంగాల్లో 42 రాష్ట్రబడ్జెట్లో నిధులు కేటాయించాలని రాయలసీమ విద్యావంతులు వేదిక కన్వీనర్ మహమూద్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సృజన సామాజిక వేదిక కార్యాలయంలో రాయలసీమకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ రాయలసీమ విద్యావంతులు వేదిక ముద్రించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ ఏపీ విభజన చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం సాధించాలన్నారు. సీమలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకును కడపలోనే కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కథ రచయిత దాదా హయత్, దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య, విరసం మాజీ రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మి, చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ పద్మ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, మహిళా శక్తి రాష్ట్ర కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి, విద్యార్థి శక్తి కన్వీనర్ హరిత, రాయలసీమ విద్యావంతుల వేదిక సభ్యులు సుబ్బయ్య, దస్తగిరి, పీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

కమిటీ సభ్యులతో తాసిల్దార్ హరికుమార్

తంబళ్లపల్లె ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ః

మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండల్లో బుధవారం జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తాసిల్దార్ హరికుమార్ సూచించారు. మంగళవారం ఆయన ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఎస్సై లోకేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో సమీక్ష జరిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణలో పోలీసులు, కమిటీ సభ్యులు పూర్తి సహకారం అందించాలని భక్తుల సౌకర్యాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సాఫీగా బ్రహ్మోత్సవాలు జరగడానికి పరస్పరం సహకరించుకుందామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, సామిరెడ్డి, జగదీష్, నరేంద్ర, వీఆర్వో నాగరాజు, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఐదు ఎకరాల మామిడి తోట దగ్ధం

తంబళ్లపల్లె ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీ బాలి రెడ్డి గారి పల్లి కాలనీకి చెందిన రాజనాల ప్రమీలమ్మ కు చెందిన ఐదు ఎకరాల మామిడి తోట దగ్ధమై సుమారు రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మామిడి తోటలోని అల్ల నేరేడు, నిమ్మ, ఎర్రచందనం, నీలగిరి తదితర పండ్ల మొక్కలు తోబాటు 5 ఎకరాలలో డ్రిప్ వైర్లు, లాడర్లు, విలువైన కలప పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. ఐదు ఎకరాలలో మామిడి తోట నష్టం వాటిల్లడంతో ప్రమీలమ్మ విలపించింది. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ఆ మహిళా రైతును అన్ని విధాల ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

కాలిపోయిన మామిడి తోటలో విలపిస్తున్న ప్రమీలమ్మ

అంగన్వాడీలకు ముగిసిన శిక్షణ కార్యక్రమం

బద్వేలు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

జ్ఞాన జ్యోతి శిక్షణ పేరుతో అంగన్వాడీలకు ఇస్తున్న శిక్షణ మంగళారం నాటికి ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి హాజరైన బద్వేలు ఇంచార్జి ఎంపీడీవో రామనాథ రెడ్డిపునాది విద్యకు అంగన్వాడీలే కీలకమన్నారు. బద్వేల్ సెక్టార్ లోని బద్వేల్ రూరల్ మరియు అర్బన్ అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో పిపి1, పిపి2 తరగతుల విద్యార్థులకు బోధించడానికి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమాన్ని సందర్శించి అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు పునాది విద్యను పటిష్టంగా బోధించాలని సూచించారు. ఏదైనా అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు అవసరమంటే తన దృష్టికి తీసుకొస్తే వాటిని పూర్తి చేస్తామని ప్రకటించారు. ముగింపు కార్యక్రమంలో ఫోర్స్ డైరెక్టర్‌గా వ్యవహరించి గోపవరం ఎంఈఓ చెన్నయ్య శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేసిన ప్రశంసించారు. బద్వేలు ఎంఈఓ ప్రమీల పునాది విద్యకు సంబంధించిన శిక్షణను అంగన్వాడీలు బాగా ఉపయోగించుకొని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు బాగా చేరేట్లు ప్రయత్నించాలని సూచించారు. బద్వేల్ సెక్టార్ శ్రీదేవి అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కూరాకు రవింద్ర,ఆనంద్, రహంతుల్లా మరియు సూపర్వైజర్లు సువర్ణ, అరుణ, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోండి

సుండుపల్లి, పిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండలంలో యస్ సి కార్పొరేషన్ ద్వారా మంజూరు అయినా టార్పల్ పట్టలను ఎంఆర్‌పిఎస్ నాయకులు మహాదేవ, ప్రకృతి వ్యవసాయసిబ్బంది తో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, అందులో ఎస్ సి వారికి ప్రభుత్వం ద్వారా ఉచ్చితంగా పట్టాలు, డ్రమ్ములు 44 మందికి ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అందచేయడం జరిగిందని, ఇందులోలబ్ధిదారులు ఇంటింటికి వెళ్లి విచారించి, ఎటువంటి అవక తవకలు జరగలేదని తెలుపారు. ఇందులో మండలనాయకులు నాగేష్, నాగలేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ప్రత్యేక ఆర్టీసి బస్సులు

డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా మదనపల్లె వన్‌డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసి బస్సులు విరివిగా నడపనున్నట్లు డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 26న గురువారం మహాశివరాత్రి పండగ సందర్భంగా మదనపల్లె-తంబళ్లపల్లె మల్లయ్యకొండ కిందకు 20బస్సులు, తంబళ్ళపల్లె-రాగిమాను మల్లయ్యకొండ కిందకు 10, మల్లయ్యకొండ కింద నుండి కొండపైకి 35, బి.కొత్తకోట-మల్లయ్యకొండ కిందకు 2, మొలకలచెరువు-మల్లయ్యకొండకిందకు 2, అంగళ్ళు-చిన్న మల్లయ్యకొండ 10బస్సులు నడపనున్నట్లు తెలిపారు. భక్తాదులు ఆర్టీసి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వైకాపా వైఫల్యాల వల్లే నోచుకోని అభివృద్ధి

అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

గత వైకాపా ప్రభుత్వ వైఫల్యాల వల్ల గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. 2019నుంచి 2024వరకు రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధిలో కుంటుపడిందన్నారు. వైకాపా నాయకులు దోచుకోవడం, దాచుకోవడం పనిగా పెట్టుకోవడం వల్ల ప్రజా అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడ ఆగిపోయాయన్నారు. ముఖ్యంగా మైనింగ్, ఇసుక, వైన్‌షాపుల విధానంతో దోచుకోవడం జరిగిందన్నారు. టిడిపి నాయకులపై కేసులు పెట్టడమే పనిగా పెట్టుకొన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్నిశాఖల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇవ్వడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఉప ముఖ్యమంత్రి చొరవతో పల్లెపండగ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేయడం జరిగిందన్నారు. విద్యాశాఖమంత్రి నారాలోకేష్ ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకం పెట్టడం పేద విద్యార్థులకు ఓ వరం లాంటిదన్నారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి వైపు నడుస్తొందన్నారు. మున్సిపాలిటిల్లో చెత్తపన్ను ఎత్తివేయడం అభినందనీయమన్నారు. మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం సంతోషకరమన్నారు.

గ్రామ కార్యదర్శికి గాయాలు

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

విధి నిర్వహణలో భాగంగా నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ గ్రామ కార్యదర్శి గౌతమికి చౌకిళ్ళవారిపల్లె సమీపంలో ఎదురుగా వస్తున్న శునకాన్ని తప్పించబోయి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గౌతమికి స్వల్పగాయలు అయ్యాయి. దీంతో నిమ్మనపల్లె ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేశారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల బవిష్యత్తు

గాలివీడు, ఫిబ్రవరి 25(ప్రభాతవార్త):

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శ్రీ రవిచంద్ర సీబీఎస్ పాఠశాల, జూనియర్ కళాశాల యాజమాన్యం శింటో ఇమ్మానేయుల్, సైజుథామస్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రవిచంద్ర సీబీఎస్ ఈ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లీ జాజాయ్, లిక్సన్‌పాల్, ఉపాధ్యాయులు గరుడప్ప, రమేష్, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా మసీదులలో వసతులు కల్పించండి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఈనెల 28 నుండి మార్చి 28 వరకు ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మసీదులలో మరియు పరిసర ప్రాంతాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ విజ్ఞప్తి మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున ను కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ప్రధానంగా నీటి వసతి, మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచి ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే రంజాన్ పర్వదినం సందర్భంగా కొర్రపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో నమాజ్ కొరకు ముస్లింలు అతిపెద్ద ఎత్తున రానున్నారని, ఈ నేపథ్యంలో వజు కొరకు నీటి వసతి, తాగునీటి వసతి, చలువ పందిర్లు కూలర్లు, మైక్ సెట్టింగ్ అలాగే మైదానాన్ని శుభ్రపరిచి అవసరమైన సౌకర్యాలు కల్పించవలసినదిగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

సెమిస్టర్ ఫలితాలలో విద్యార్థినిల ప్రతిభ

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజఫరింగ్ కళాశాలలోని విదానిర్థినీలు అనంతపురం జేఎన్టీయూ విడుదల చేసిన బీటెక్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలల్లో ఉత్తమ ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఈ ఫలితాలలో మొదటి సంవత్సరం సిఎస్ఈ విభాగానికి చెందిన రమ్యశ్రీ 90.2, నాగ యశ్వంతి 87.8, మేఘనారెడ్డి 86.2, ఇసిఇ విభాగానికి చెందిన చందన 89.2, వెంకట శ్రావణి 88.4, చాముండేశ్వరి 87.9, సిఎస్ఈ (ఎఐఅండ్ఎంఎల్) విభాగానికి చెందిన గురుభవిష్య 88.4, నదరత్ జహ 88.3, రజని 87.9, మరియు ఇఇఇ విభాగానికి చెందిన గౌతమి 78.3 సాధించారు. ఈ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రా రెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు కోటేశ్వర రావు, యాకూబ్ అలి, మహమ్మద్ జాబీర్, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం అభినందించారు.

భిక్షాటనకు వచ్చి వృద్ధుడు మృతి

పీలేరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

భిక్షాటనకు వచ్చి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బాలయ్యగారి పల్లి పంచాయతీ ఎర్రయ్యగారి పల్లెలో ఉన్న స్థానిక ప్రైవేట్ పెట్రోల్ బంక్ వద్ద మృద్యుడు మృతి చెందినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు అక్కడికి వచ్చి పరిశీలించి అతని వద్ద ఉన్న ఆధార్ కార్డును చూడగా అతని అడ్రస్‌ను తెలుసుకున్నట్టు తెలిపారు. పాకాలకు చెందిన నాగభూషణం గత మూడు నెలల క్రితం భిక్షాటనకు వచ్చి ఇక్కడే తిరుగుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. భిక్షాటన చేసే వృద్ధుడు మృతి చెందినట్లు తెలుసుకొని ఎస్సై రామాంజనేయులు తన సిబ్బందిని అక్కడే ఉంచి మృతుడి కుమారుడి అడ్రస్ తెలుసుకుని విషయం తెలిపినట్లు తెలిపారు. కుమారుడు పాకాల నుండి బయలుదేరి పీలేరులో అంబులెన్స్ను తీసుకుని వచ్చి రాత్రి ఒంటిగంట సమయంలో మృతి చెందిన తన తండ్రిని తీసుకెళ్లినట్లు కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

మయూర వాహనంపై విహరించిన బోలా శంకరుడు

కలకడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

మయూర వాహనంపై పార్వతి పరమేశ్వరులు విహరించారు. మండలంలోని దేవాలయం పేట వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి బాలిజ కులస్తులకు కేటాయించిన మయూర వాహనంపై శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి పురవీధుల్లో విహరించినట్లు ఆలయ ధర్మకర్త రవీంద్ర స్వామి తెలిపారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకమైన పూలతో అలంకరించిన మయూర వాహనంపై దేవళంపేట ఎర్రగాలపల్లి కలకడ పురవీధులలో కోలాటాలు, బళ్లారి డ్రమ్ములు మధ్య విహరించినట్టు తెలిపారు.

తహసీల్దార్ ఆఫీస్‌లో డీలర్ల సమావేశం

సుండుపల్లి, పిబ్రవరి25, ప్రభాతవార్త :

తహసీల్దార్ దైవాధీనం అధ్యక్షతన డీలర్ల సమావేశం తహసీల్దార్ ఆఫీస్ నందు జరిగింది ఈ సమావేశమునకు రాయచోటి ఎన్పోర్స్మెంట్ డిటి తిమ్మారెడ్డి హాజరు కావడం జరిగింది. ఆయన మాట్లాడుతు మండలంలోని డీలర్లు అందరు కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సరుకులు పంపిణి చేయాలని అలాగే ఎండియు ఆపరేటర్‌లు గ్రామంలోని ఇండ్ల దగ్గర పోయి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్ణంచిన రేట్లకు, తూకాలు తక్కువ లేకుండా సరుకులు సక్రమంగా పంపకం చేయాలని, అలా కాకుండ అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్, డీలర్లు పాల్గొన్నారు.

గ్రామంలో నీటి కొరత తీర్చండి : సిపిఐ

పెనగలూరు, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:

మండలంలోని ఎన్నివారపల్లి హరిజనవాడలో నీళ్లు కొరత అధికంగా ఉందని ఆ గ్రామంలో నెలకొన్న నీటి కొరతను తీర్చి ప్రజల దాహర్తిని తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండలంలోని ఎన్నివారిపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న త్రాగునీటి ఎద్దడిని గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలోనే త్రాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతూ ఉంటే మార్చి, ఏప్రిల్ మాసాలలో ప్రజలు ఏ విధంగా నీటి కొరత ఎదుర్కొంటారో నని ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లను రిపేర్ చేయించాలని నీళ్లు వచ్చేలా చేపట్టాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఎంపీడీవోను కోరారు. దళితులు పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా తొందరగా బోర్లు రిపేర్ చేయించి తగు చర్యలు తీసుకోవాలని ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి(సిపిఐ) ఈరి లక్ష్మీనారాయణ, పీహెచ్బీఎస్ పి శివశంకర్, తిప్పన నారాయణ, యణ్యం సామూత్రి, తిప్పన. నారాయణ, యణ్యం బాలచంద్రుడు, సుబ్బనరసయ్య బలరామయ్య, రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు వినూత్న సౌరవృక్ష ఆవిష్కరణ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య విశ్వవిద్యాలయం రాజంపేటలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగానికి చెందిన విద్యార్థులు జె. భూమిక, ఎన్. అనుశర్మ, పి.చరణ్, ఎస్.అహ్మద్, పర్యవేక్షకుడు డాక్టర్ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వినూత్న ఆవిష్కరణగా సౌరవృక్షం (సోలార్‌ట్రీ)ను రూపొందించారు. ఈ సౌరవృక్షం 6 సోలార్ ప్యానెల్‌లతో కూడి ఉంది. ప్రతి ప్యానెల్ 50 వాట్స్, 24 వోల్ట్స్ రేటింగ్ కలిగి ఉంటుంది. ఇది రోజుకు సుమారు 3 యూనిట్లు (కెడబ్ల్యుహెచ్) విద్యుత్ ఉత్పత్తి చేయగల సామర్థం కలిగి ఉంది. తద్వారా ఒక మధ్య తరగతి కుటుంబం యొక్క రోజువారీ విద్యుత్ అవసరాలను తీర్చగలదు. ఈ ప్రాజెక్టును అన్నమాచార్య విశ్వవిద్యాలయ ప్రోచాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ భవిష్యత్తులో వినియోగదారులకు మార్గదర్శకంగా నిలుస్తుంది" అని తెలిపారు. విద్యార్థుల సాంకేతిక ప్రతిభను ప్రశంసించిన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి, చాన్సలర్ డా. సి.గంగిరెడ్డి, ప్రోచాన్సలర్ సి. అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ డా. ఎస్. ఎం.వి. నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డా.ఎం. పద్మ లలిత విద్యార్థులను అభినందించారు. ఈ వినూత్న ప్రాజెక్టు ద్వారా విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, సామాజిక బాధ్యతను విశ్వవిద్యాలయం మరొకసారి చాటిచెప్పింది.

ఆహారశుద్ధి పరిశ్రమలపై అవగాహన

మైదుకూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:

మండల కేంద్ర సమాఖ్య భవనంలో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల అవగాహన క్రమబద్ధీకరణ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏ.పి.ఎం జయరాజు మాట్లాడుతూ సబ్సిడీ లోన్స్ మరియు (పి.ఎం.ఎఫ్.ఎం.ఈ)పథకం ప్రభుత్వం కల్పిస్తున్న సువర్ణ అవకాశాలను కల్పిస్తున్నాయి. వ్యాపారంలో అన్ని విధాలుగా సమన్వయంతో ఆధునిక సాంకేతికతతో మిమ్మల్ని పెద్ద వ్యాపారస్తులకు దీటుగా నిలబెట్టడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమ

మహాశివరాత్రికి ముస్తాబవుతున్న సోమేశ్వరస్వామి, తవళం నేలమల్లేశ్వరుడు

నూతనంగా నిర్మించిన సోమేశ్వరస్వామి

నిర్మాణదశలో పనులు జరుగుతున్న తవళం శివాలయం

నిమ్మనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
నిమ్మనపల్లె మండలంలోని కొండయ్యగారిపల్లె పంచాయితీ ఓట్లవంక సమీపంలో నూతనంగా నిర్మించిన సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా 26,27వ తేదీన ఘనంగా రుద్రాభిషేకం, లలితాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణోత్సవం జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఆదయస్వామి తెలిపారు. వివిధ సాంస్కృతికకార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు అభిషేకాలు, అన్నదానం జరగనున్నది. వేలాది మంది సోమేశ్వరుని కృపకు పాత్రులవుతున్నారు. అదే విధంగా తవళంలోని అటవీ ప్రాంతంలో గల నేలమల్లేశ్వరస్వామి ఆలయానికి భారీ సంఖ్యంలో భక్తాదులు పాల్గొని బుధ, గురువారాల్లో శివరాత్రికి ఘనంగా పూజలు చేయనున్నారు. ఈ ఆలయంలో శివపార్వతుల కళ్యాణంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నట్లు ఈఓ మంజుల, తాత్కాలిక చైర్మెన్ మేసా రామక్రిష్ణ, ధర్మకర్త సి ఎం.రెడ్డప్పరెడ్డిలు తెలిపారు. ప్రత్యేక బస్సులు నడపనున్నారు. అన్నదానం జరగనున్నది.

అనాద వృద్ధులకు చేయూత

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :
ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తామని సగళా గోవింద స్వామి, సుబ్బరాజ, సురేష్‌బాబు కుటుంబ సభ్యులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆనంద నిలయం వసతిగృహంలోని అనాథ వృద్ధులకు తినబండాలరాలను మరియు వృద్ధులందరికీ రుచికరమైన భోజనాన్ని వారి కుటుంబ సభ్యుల చేతులమీదుగా వృద్ధులకు అందజేశారు. అనంతరం సగళా గోవిందస్వామి బ్రదర్స్ మాట్లాడుతూ ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు తినుబండారాలు, అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, చేయడం జరిగిందని, రాబోయే రోజులలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్, కీర్తిశేషులు సగళాశా వెంకటరమణయ్య పవిత్రాత్మకు శాంతి కలగాలని నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు.

వైభవంగా కనకదుర్గమ్మవారికి ఒడిబియ్యం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :
మాఘమాసం పురస్కరించుకుని పట్టంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఒక మాసం ప్రతి రోజూ ఆవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు సముద్రాల మాధవి లత, సెక్రటరీ పెసల శ్రీవాణి ,స్పీకర్ స్వర్ణ, ట్రెజరర్ సౌజన్య,వైస్‌ప్రెసిడెంట్ సుప్రజ మరియు పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో కనకదుర్గమ్మవారికి వైభవంగా సాంప్రదాయ బద్ధంగా ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవోపా మహిళా విభాగం కమిటి ఆధ్వర్యంలో గతంలో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సేవచేస్తూ భక్తులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అయితే మాఘమాసం పురస్కరించుకుని పలువురు దాతల సహకారంతో కనకదుర్గమ్మ అమ్మవారికి ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం ప్రతి రోజు నిర్వహించడంతోపాటు అనేక ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన విశేషసంఖ్యలో భక్తులు తరలి వచ్చి దర్శించుకోవడం జరుగుతుంది. మంగళవారం కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు ఒడిబియ్యం వల్లింపు కార్యక్రమం నిర్వహించారు.

నేడు వైభవంగా కళ్యాణ మహోత్సవం: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో బుధవారం తెల్లవారుజామునుంచి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అనంతరం సాయంత్రం 6 గంటలకు ఎదుర్కొళ్లు, శ్రీ దుర్గామల్లేశ్వరి స్వామి కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి సభ్యులు వడ్లపూటి నాగభూషణం, ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, దర్శి సుబ్బరాజాతో పాటు పలువురు కమిటి సభ్యులు తెలిపారు. కావున భక్తాదులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సోదరుడు

సంబేపల్లి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త
మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు పలితాలు సాధించాలని నియోజకవర్గపు టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం సంబేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది సంబేపల్లి మండలంలో చదివే పదవ తరగతి విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి సందేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు తల్లిదండ్రు రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉంటారని వారి ఆశలను నెరవేర్చేందుకు ఇప్పటినుంచే విద్యార్థుల్లో ఒక లక్ష్యాన్ని ఉంచుకొని ఆ లక్ష్యసాధనకు ఇస్తా ముందుకు వెళ్లాలన్నారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంచదన్నారు లక్ష్యసాధన కోసం పట్టుదల అంకితభావంతో బాగా చదవాలన్నారు పరీక్షల్లో చూసి రాతలు ఉండవని అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు మండల తెలుగుదేశం మాజీ జెడ్పిటిసి మల్లు నర్సా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు పదవ తరగతి పునాది వంచదన్నారు లక్ష్యసాధన కోసం పట్టుదల అంకితభావంతో బాగా చదవాలన్నారు నాయకులు మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు యువ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి మట్లి వేణుగో పాల్ నాయుడులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్న సమయాన్ని సదివినయనం చేసుకొని పరీక్షలల్లో ఉత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులు గొప్ప గొప్ప గమ్యాలు ఏర్పరచుకొని బాగా చదవాలన్నారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ గేటు ఆర్చి నిర్మాణం చేపట్టాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి నీ ఉపాధ్యాయులు కోరగా వెంటనే ఆయన స్పందించి తన వంతు నిధులు ఖర్చు చేసి ఆర్చి నిర్మాణం గేటు ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు మరియు ఆదర్శ పాఠశాలకు మోటకట్ల వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలంలో సొంత బాబు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో అర్చన విద్యాసంస్థల అధినేత మదన్మోహన్ రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మడత నరసింహారెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలను తిలకిస్తున్న మంత్రి సోదరుడు

ప్రకృతి రమణీయ ప్రసిద్ధ శైవక్షేత్రం గుండాల కోన

ఎండ్రకాయ రూపంలో సాక్షాత్కారం
వందల సంవత్సరాల చరిత్ర సొంతం.
ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ.



చిట్వేలి,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:
ప్రకృతి రమణీయంతో ఎండ్రకాయ రూపంలో భక్తులకు దర్శనమిచ్చే పుణ్యక్షేత్రం శ్రీగుండాలకోన. గుండాలేశ్వరుడుగా పిలువబడే ఈ ప్రదేశం మండల పరిధిలోని పెద్దూరు గ్రామం నుంచి 8 కిలోమీటర్ల లోపు దూరంలో దట్టమైన అడవిలో వెలసి ఉంది. అవధూతలైన శ్రీరాములు తాత, పరదేశి స్వామీ ఇచ్చటే దైవ ధ్యానం చేసినట్లు సమాచారం. సుదూరం నుంచి ప్రవహిస్తూ గుండంలో దుమికే జలపాతం కనువిందు చేస్తుంది. పెద్ద బండరాయి కింద బంగారు వన్నెలో భక్తుల సమర్పించే కానుకులను స్వామివారు ఎండ్రకాయ రూపంలో నీటిలో ముంచడం, తీసుకెళ్లడం ఇక్కడ విశేషం. సంతానం లేని వారు గుండంలో స్నానం ఆచరించి స్వామివారికి వరపడడం, స్వప్నంలో కనిపించి వారికి సంతాన భాగ్యాన్ని కలిగించడం ఇక్కడ ప్రత్యేకత. ఏపుగా పెరిగిన పలు రకాల చెట్లు, ప్రవహించే జలపాత సవ్వడులు, కూత వేటు దూరంలో వినిపించే రైలు కూత శబ్దాలు, పక్షుల కిలకిల రావాలు ఇలా ఒకటేమిటి ఎన్నో విశేషాలు ఈ గుండాలకోనకు సొంతం. కార్తీక మాసంతో పాటు, పరమశివుని విశేష రోజుల్లో రైల్వే కోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లోని వేలాదిమంది భక్తులు ట్రాక్టర్లు, టాటా మ్యాక్సీలు, బైకులు లలోనే కాక కాలినడకతో కూడా స్వామివారి సన్నిధికి చేరుకుంటారు. చెర్లోపల్లి గ్రామం నుంచి కూడా అతి తక్కువ దూరంతో గుండాల కోనకు చేరుకోవచ్చు. కొంత దూరం వరకు వాహనాల ద్వారా చేరుకొని కాలినడకతో వెళ్ళవలసి ఉంటుంది. కాగా ప్రస్తుతం ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, ఆలయ పెద్దలు, మండల ప్రజల సహకారంతో ప్రస్తుతం పెద్దూరు గ్రామం నుంచి గుండాలకోన వరకు బస్సు మార్గాన్ని ఏర్పాటు చేయడం అతిపెద్ద విశేషం. రానున్న రోజుల్లో తారు రోడ్డుకు ప్రజా ప్రతినిధులు ప్రయత్నిస్తే భక్తులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ప్రజలు కోరుతున్నారు.

చిరకాల స్వప్నం ఫలించింది:
రహదారిని విస్తరించడంతో బస్సు ద్వారా ప్రయాణించి, స్వామివారిని దర్శించుకోవడం పట్ల భక్తులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. పెద్దూరు నుంచి రెండు బస్సులు ఉదయం 6 గంటల మొదలు,సాయంత్రం వరకు అటు ఇటుగా తిరుగుతూ ఉంటాయన్నారు.వృద్ధులు, పిల్లలు కూడా సులువుగా బస్సు ప్రయాణం ద్వారా స్వామి సన్నిధికి చేరుకోవచ్చని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.

ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు:
మహాశివరాత్రి పర్వదినాన్ని సంతరించుకొని గుండాలకోనకు వచ్చే వేలాదిమంది భక్తులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో మోహన్ తెలిపారు. మంగళవారం స్థానిక రెవెన్యూ సిబ్బంది కమిటీ పెద్దలతో కలిసి పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని అన్నారు. పోలీస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, అధికార యంత్రాంగం విధులను నిర్వహిస్తుందని అన్నారు. భక్తులు జాగ్రత్తలు పాటించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని దర్శించుకోవాలని ఎంపీడీవో కోరారు.

అమెరికా యూనివర్శిటితో మిట్స్ అవగాహన ఒప్పందం

మిట్స్‌లో ఎంఓయు చేసుకొన్న దృశ్యం

కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
అమెరికాలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్శిటితో మిట్స్ కళాశాల అవగాహన ఒప్పందం కుదర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వల్ల మిట్స్ యొక్క అంతర్జాతీయ ప్రయత్నాల్లో ప్రధాన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఇది యునైటెడ్ స్టేట్‌లో ఉన్నత విద్యను కోరుకొని మా విద్యార్థులకు నూతన మర్గాలను తెలుస్తుందన్నారు. ప్రతిభావంతమైన విద్య, పరిశోదన సహకారాలకు ఒక వేధికను ఏర్పాటు చేస్తాందన్నారు. బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్శిటి ప్రతినిధి బృందం భాగస్వామ్యంపై ఉత్సాహాన్ని వ్యక్తం చేసిందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పరిశోదకులకు వాతావరణాన్ని సృష్టించడంలోనూ ఈ సహకారం అర్థవంతమైన ప్రపంచ మార్పిడి, వినూత్న పరిశోదన, విద్యానైపుణ్యానికి మార్గం సుగమం చేయడమే లక్ష్యంగా పెట్టుకొందని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆ యూనివర్శిటి ప్రతినిధులు డాక్టర్ రామ్ వీరపనేని తాత్కాలిక వైస్ ప్రోవోస్ట్ అకడమిక్ అఫైర్స్ డాక్టర్ వేల్‌ముక్తర్, డీన్ కాలేజ్‌ఆఫ్ టెక్నాలజీ ఆర్కిటెక్షర్, అండ్ మిష్టర్ ఖాన్(జాన్) ఎగ్జోగమస్, ఇంటర్‌నేషనల్ ప్రోగ్రాం అండ్, ఇంటర్‌నేషనల్ స్టూడెంట్స్ సలహదారులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ , అడ్వయిజర్ ఆర్‌డి డాక్టర్ తులసీరామ్‌నాయుడు, సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిండర్‌స్పార్క్ వార్షికోత్సవాలు

విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
అంగళ్ళుకు సమీపంలోని విశ్వం సిబిఎస్‌ఈ స్కూల్‌లో మంగళవారం కిండర్‌స్పార్క్ వార్షికోత్సవ, గ్రాడ్యుయేషన్‌డే సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథి జి.రాజేంద్రబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయిస్తే వారికి విద్యాబుద్ధులు, మంచి ప్రవర్తన, సంస్కారాన్ని అందించిన వారు అవుతారన్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు తమ ఆరాధ్య నృత్యం, స్కిల్ పఠనం, ఫిరమిట్ వేషదారాణలతో ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక నృత్య ప్రదర్శనను, సాంప్రదాయ విలువలకు ప్రాధాన్యత కలిగించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజులిన్‌ప్రియ, ముఖ్య అతిథి రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన అఖండ మల్లేశ్వరస్వామి ఆలయం

ముస్తాబైన శివాలయం

కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
అంగళ్ళుకు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ అఖండ మల్లేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇక్కడ భక్తుల కోసం చలువ పందిళ్ళను ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను సిద్ధం చేశారు. ఆలయం వద్ద శివరాత్రి జాగరణ భక్తుల కోసం హరికథ, భరతనాట్య తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ చైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఉదయం నుంచి అంగళ్ళు నుంచి కొండపైకి ప్రత్యేక ఆర్టీసి బస్సులను నడపనున్నట్లు తెలిపారు.

జూనియర్ కళాశాలలో వార్షికోత్సవం

రామసముద్రం. ఫిబ్రవరి 25 ప్రభాతవార్త
రామసముద్రం మండల కేంద్రంలో దిన్ని పల్లె గ్రామ సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల, కాలేజి లో 12వ ఆదర్శ పాఠశాల, కాలేజి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికలతో మెలగాలని విద్యార్థులు అందరూ మంచి బాటవైపు పయనించాలని పరీక్ష సమయంలో టైమ్ వృధా చేయకుండా చదువుపై ద్రుష్టి పెట్టాలని ఫోన్ వాడకాన్ని తగ్గించాలని పరీక్షపై శ్రద్ధ వహించి పరీక్షలు వ్రాయాలన్నారు రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఉత్పత్తిలతో సాధించి మండలానికి అన్నమయ్య జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.అనంతరం విద్యార్థులు సాంస్క్ృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఎంఈఓ హేమలత, హెచ్ఎం చిట్టిబాబు, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, ఎస్ టి యు మండల ప్రెసిడెంట్ అయూబ్, హెచ్ ఎం జనార్ధనరెడ్డి నాగరాజ అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యపూజ స్వామి శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు

సిద్ధవటం ఫిబ్రవరి25 ప్రభాతవార్త:
మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ప్రత్యేక అభిషేకాలు రుద్రాభిషేకం, పంచామృతాలు శివపార్వతుల కళ్యాణం రాత్రి 7 గంటల నుండి స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాల జరుగుతాయని భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శివయ్య పేర్కొన్నారు.

గుండ్లపల్లి ఏటిగడ్డ శివుని ఊరేగింపు

గుండ్లపల్లి ఏటిగడ్డ శివుని ఊరేగింపు

తంబళ్లపల్లె ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి ప్రజల ఆరాధ్య దైవం ఏటిగడ్డ శివాలయంలోని మహాశివుని ఊరేగింపు తంబళ్లపల్లె మండల కేంద్రంలో హోరెత్తింది. ఉదయం గుండ్లపల్లి పంచాయతీలోని 10 గ్రామాల ప్రజలు, శివ మాల భక్తులు, మహిళలు ఏటిగడ్డ మహాశివునికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి అనంతరం పంచాయతీలోని గ్రామాలలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించి సాయంత్రం తంబళ్లపల్లి మండల కేంద్రానికి చేరుకొని పెద్ద ఎత్తున బాణసంచా, డిజే సౌండ్ సిస్టం తో చెక్కభజన, కోలాటాలతో స్థానిక ప్రజలను మంత్రముగ్ధులను చేసింది. ఈ సందర్భంగా క్రాస్ రోడ్డు నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా పాత బస్టాండ్ వరకు ఈ మహాశివుని ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నేడే మల్లయ్య కొండపై మహాశివరాత్రి ఉత్సవాలు

విద్యుత్ దీపాలంకరణలో మల్లయ్య కొండ శివాలయం.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండల్లో బుధవారం జరిగే మహాశివుని బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహణకు శివమాల గురువులు చింతర్ల మల్లికార్జున స్వామి, శివ స్వామి, జనార్ధన స్వామి, పూజారి వెంకటరమణ స్వాములు ఆలయ అర్చకులు ఈశ్వరప్ప చే సహస్రనామార్చన ప్రత్యేక పూజలు రాత్రి స్వామివారి కల్యాణోత్సవం జరుగుతుందని ఈవో ముని రాజా తెలిపారు. మదనపల్లి వన్ డిపో నుండి కొండకు 30 ప్రత్యేక బస్ సర్వీసులు, కొండకు త్రీఫేస్ నిరంతర విద్యుత్తు, కొండపై లక్ష లీటర్ల తాగునీటి నిలువ తో పాటు నిరంతరం నీటి సరఫరా, 24 గంటలు వైద్య సేవలకు అందుబాటులో డాక్టర్లు, 108 సౌకర్యం, కొండ కింద మల్లికార్జున సేవా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం జరుగుతుంది. స్వామివారి దర్శనానికి తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు హాజరవుతారని కార్యనిర్వాహక కమిటీ తెలిపింది.

క్రీడాకారులకు ఇది ఒక చక్కటి అవకాశం

క్రీడాకారులు ఎంపిక

వాల్మీకిపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :
నగరాల్లో జరిగే క్రికెట్ క్రీడాకారుల ఎంపిక గ్రామీణ ప్రాంతమైన వాల్మీకిపురంలో జరగడం శుభపరిణామమని, గ్రామీణ క్రీడాకారులకు ఇదో చక్కటి అవకాశమని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల పీడీ రాజు అన్నారు. మంగళవారం స్థానిక జీవీఎస్సీఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్12 బాలురు, అండర్15 బాలికల క్రికెట్ లీగ్ పోటీలు2025 కార్యక్రమాన్ని రాజు జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ స్థానికంగా క్రికెట్ లీగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు మదనపల్లె, చిత్తూరు జిల్లా డివిజన్ క్రీడాకారులు ఇక్కడ జరిగే క్రికెట్ లీగ్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు క్రికెట్ లీగ్ పోటీలు2025 ఎంపిక కార్యక్రమంలో మొత్తం 10 క్రికెట్ టీంలను ఎంపిక చేస్తామని, వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను గుర్తించి వారికి మళ్లీ లీగ్ మ్యాచ్లు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ కోచ్ సునీల్కుమార్, సెలెక్టర్ విష్ణువర్ధన్రెడ్డి, గ్రౌండ్ ఇన్చార్జి భరత్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారికి పంచ లోహాలతో మకర తోరణం, త్రిశూలం దివ్య జ్యోతులు

సుండుపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:
మండలంలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ చింతలయ్యగారిపల్లి శివాలయానికి 108 కిలోల పంచలోహాలతో చేసిన మకర తోరణం, త్రిశూలం, దివ్య జ్యోతులను చేయించినట్లు తిరుమల ఏజెన్సీ యజమాని వెంకటేష్, వంశీకృష్ణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం 6 గంటలకు ఈ ఆభరణాలను చింతలయ్యగారి పల్లెలో వెలసిన పరమ శివునికి అలంకరింప జేసీ అభిషేకాలు పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటి విలువ రూ.2 లక్షలు అవుతాయని దాతలు తెలియజేశారు. అలాగే అదే ఆలయంలో అదే గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.